ప్రారంభం 2004 నుంచి అమెరికాలో ప్రచురితమయ్యే మొట్టమొదటి గ్లోబల్ పత్రిక
తెలుగు టైమ్స్
www.telugutimes.net
The Portal for NRI Telugu Community in USA

పఠనంకి ePaper తెలుగుటైమ్స్ Sept. Issue

అమెరికాలో వివిధ నగరాల్లో జరిగే భద్రాచల సీతారాముల కల్యాణం

విజయవంతంగా పూర్తి అయిన మొదటి సంవత్సరం



# చికాగోలో తెలుగువారి క్రికెట్ టోర్నమెంట్ సీటీఏ, నాట్స్ ఆధ్వర్యంలో నిర్వహణ

Rate this item (0 votes)

Email | Print



**ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్, చికాగో తెలుగు అసోసియేషన్ సీటీఏ** సంయుక్తంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు తెలుగువారి నుంచి మంచి స్పందన లభించింది. చికాగోలోని డోనర్స్ గ్రోవ్ క్రికెట్ మైదానంలో Evolutyz Cup టీ 10 క్రికెట్ టోర్నమెంట్ 2014 పేరుతో జరిగిన ఈ క్రికెట్ సమరంలో 150 మంది క్రికెటర్లు తొమ్మిది టీంలుగా ఈ టోర్నమెంట్ లో ఆడారు. ఏ, బీ, సీ మూడు గ్రూపులుగా ముందు టీంలను సీటీఏ, నాట్స్ స్పోర్ట్స్ కమిటీలు విభజించాయి.

నాని నాయకత్వంలో సీఎస్ ఐ ఎలెవన్, సౌజన్య రెడ్డి నాయకత్వంలో లీఫ్లై స్ట్రైకర్స్, పిల్ల శ్రీనివాస్ నాయకత్వంలోని లయన్స్ టీంలు గ్రూపు ఏలో ఉన్నాయి. సుధన్ పెరియాసే నాయకత్వంలో ఫాల్కన్ టీం, క్రుతివాస్ మంగళపల్లి నాయకత్వంలో తుపాకుల టీం, ప్రణయ్ పిండి నాయకత్వంలో సీఎస్ యూ టీంలు గ్రూపు బీలో ఉన్నాయి. సుబ్బారావు పుట్రేవు, రాజేష్ వీడులముడి నాయకత్వంలో సీటీఏ ఛాలెంజర్స్ టీం వేణు క్రిష్ణర్దుల నాయకత్వంలో విక్టర్స్ టీం, లింసన్ ధకైటిల్, రామ్ తూనుగుంట్ల నాయకత్వంలో ఫన్ టీంలు గ్రూపు సీలో ఉన్నాయి.

సీటీఏ, నాట్స్ కార్యనిర్వహక కమిటీలు ఈ టోర్నమెంట్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించాయి. మదన్ పాములపాటి, శ్రీధర్ ముమ్మనగండి, సుబ్బారావు పుట్రేవు, నాగేంద్ర వేగే లు స్పోర్ట్స్ డైరక్టర్లయిన రాజేష్ వీడులముడి, శైలేంద్ర గుమ్మడి, మనోహార్ పాములపాటిలతో కలిసి ఈ టోర్నమెంట్ నిర్వహణకు ముందస్తుగా ఎంతో కసరత్తు చేశారు. ఈ టోర్నమెంట్ లో ప్రిలిమనరీ రౌండ్లు ఒక రోజు, సెమీ ఫైనల్, ఫైనల్ మరొకరోజు జరిగాయి. ప్రతి టీం రెండు మ్యాచ్ లు ఆడాయి. సీటీఏ ఛాలెంజర్స్, లయన్స్, తుపాకులు, విక్టర్స్ టీంలు ప్రాథమిక రౌండ్లతో విజేతలుగా నిలిచాయి.ఈ నాలుగు టీం మధ్య జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లు జరిగాయి. లయన్స్, తుపాకులు టీంలు, ఫోర్లు, సిక్స్ లతో క్రికెట్ అభిమానుల్లో జోష్ నింపాయి. ఈ మ్యాచ్ లో లయన్స్ టీం విజేతగా నిలిచింది.. ఆ తర్వాత సీటీఏ ఛాలెంజర్స్ ,విక్టర్స్ మధ్య సెమీ ఫైనల్ జరిగింది. ఇందులో విక్టర్స్ టీం గెలుపొందింది. ఫైనల్ మ్యాచ్ లయన్స్ టీం, విక్టర్స్ టీం మధ్య జరిగిన సమరంలో లయన్స్ టీం ఛాంపియన్ ట్రోఫిని కైవసం చేసుకుంది.

రన్నర్స్, విన్నర్స్ తో పాటు సెమీ ఫైనల్ కు వచ్చిన వారికి కూడా Evolutyz IT కంపెనీ ప్రైజ్ మనీతో పాటు బహుమతులు అందించింది. న్యూయార్క్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజెంట్ క్రిష్ణ రంగరాజు క్రికెటర్లకు అల్పాహారాలు అందించారు. సీటీఏ, నాట్స్ స్పోర్ట్స్ కార్యనిర్వహాక కమిటీ ఈ టోర్నమెంట్ కోసం పనిచేసిన వాలంటీర్లు, అంపైర్లందరికి ధన్యవాదాలు తెలిపింది. సీటీఏ ప్రెసిడెంట్ మూర్తి కొప్పాక, నాట్స్ చికాగో కో ఆర్డినేటర్ నాగేంద్ర వేగే స్పానర్లకు, నిర్వహక కమిటీకి, ఆటగాళ్లకు ప్రత్యేకంగా ప్రశంసించింది.

సీటీఏ, నాట్స్ చికాగో కార్యనిర్వహక కమిటీ మూర్తి కొప్పాక, మహేష్ కాకర్ల, రావు అచంట, రమేష్ మర్యాల, వర ప్రసాద్ బోడపాటి, లక్ష్మణ్ జీ కొల్లి, నాగేంద్ర వేగే, శ్రీనివాస బొప్పన్న, సుజనా అచంట, నవీన్ అడుసుమల్లి, మహేష్ ఆళ్ల, వేణు క్రిష్ణర్దుల, లక్ష్మి బొజ్జ, సంధ్య అంబటి, బిందు బాలినేని, రామ్ తూనుగుంట్ల ఈ టోర్నమెంట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. సంధ్య అంబటి, బిందు బాలినేని, రామ్ తూనుగుంట్ల టోర్నమెంట్ ను కో ఆర్డినేట్ చేశారు.

## Political News


14వ ఆర్థిక సంఘం సమావేశం


సానియాకు మరో కోటి


కేసీఆర్ నాకు తండ్రి లాంటి వారు : డిప్యూటీ సీఎం రాజయ్య


పోలవరం ప్రాజెక్టుపై ఏపీ సర్కార్ మరో ముందడుగు


ఉద్యమాల పేరిట మభ్యపెట్టడం తప్ప ఒరగబెట్టిందేమిలేదు : రాపోలు

Telugu Times — ANDROID APP ON Google play — Click here to Download

Telugu Times — Available on the App Store — Click here to Download

## Find us on Facebook

Telugu Times
Like

52,567 people like Telugu Times.



Facebook social plugin

సీటీఏ, నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరక్టర్ రవి అచంట సీటీఏ, నాట్స్ చేస్తున్న కార్యక్రమాలు..వాటికి తెలుగు ప్రజల నుంచి వస్తున్న మద్దతును తెలిపారు. ఇదే స్పూర్తితో భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ టోర్నమెంట్ కోసం వాలంటీర్లుగా పనిచేసిన ప్రణవ్ బేతపూడి, రామ్ క్రిష్ణ బాలినేని, కిరణ్ అంబటి, వినోద్ బెంగళూరు, శ్రీనివాస్ పిల్ల, లింసన్ దక్కిటర్, హేమంత్ సింగ్, వెంకట్ తోట, నవీన్ రెడ్డి, శ్రీకాంత్ మాలతి, అరుల్ బాబు, నరేన్ ఉపాధ్యాయ తదితరులను నాట్స్ ప్రత్యేకంగా అభినందించింది.

**View Event Gallery**

Tweet 0 Like 0 g+1

« లాస్ ఏంజెల్స్ లో గల్లా జయదేవ్ కు ఘన సన్మానం

న్యూయార్క్ లో నాట్స్ ఉచిత వైద్య శిబిరం »

Login to post comments

Copyright © 2014 Telugu Times. All Rights Reserved.

Scroll to Top